# పాము, మనిషి-పగ

సింగరాజు లింగమూర్తి

అది పట్టణమూ, పల్లెగాని మధ్యస్థలం పూరు. ఇంచుమించుగా పట్టణంలో ఉండే హంగులన్నీ ఆ పూరికీ ఉన్నాయి.

పూళ్ళోకి రావడానికి రెండు దారు లున్నాయి.

పూరి పొలిమేరలు దాటగానే రాజశేఖరం గారి మామిడితోపు, అది దాటి కొద్ది దూరం రాగానే మొగిలితోట ఉంటాయి.

పూళ్ళో మేడలు, మిద్దెలు, పెంకుటిళ్ళు, గుడిసెలు చాలా ఉన్నాయి.

ప్రైమరీ స్కూలు, మాధ్యమిక పాఠశాల, ఒక ఉన్నత పాఠశాల ఉన్నాయి.

బజారు వీధిలో నాయుడిగారి డిస్పెన్సరీ, దానికి ఎదురుగా ఆచార్యులవారి ఆయుర్వేద వైద్యశాల ఉన్నాయి.

రాజశేఖరంగారు ఎం. ఎల్. ఎ. త్వరలో మంత్రి కాబోతున్నారని ఆ నోటా, ఈ నోటా వినపడుతుంటుంది.

జిల్లా పరిషత్ అధ్యక్షులుదీ ఆ పూరే!

రాజశేఖరంగారి వీధి చివరిలో హెడ్మాస్టరిల్లు ఉంటుంది.

పూరి చివరలో ఒక పెద్ద గుట్ట ఉంది. ఆ పై పూరు పోయేవారు బండ్ల మార్గమయితే గుట్ట చుట్టూ తిరిగి వెళ్ళాలి. ఓపికున్నవారు సరదాగా గుట్టమీదినుంచి నడిచి అవతలి పూరు వెడతారు.

పూరి పెద్ద బజారులోనే లైబ్రరీ ఉంది. ఆ వీధిగుండానే ఆంజనేయస్వామి కోవెలకు వెళ్ళాలి.

పూరి మధ్యలో ఒకవారకు సగం పనిలో ఆగిపోయిన సినిమా హాలు బోసిపోయినట్టు కనిపిస్తుంటుంది.

ఆ పూళ్ళో పాము మంత్రాలు వేసేవారు యానాది సుబ్బడు, తంబళ్ళ బుచ్చయ్య బాగా పేరున్నవారు. ఆ చుట్టుపట్ల గ్రామాలకు వాళ్ళే మంత్రగాళ్ళు.

విశ్వపతి అనే యువకుడు స్కూలు ఫైనల్ పాసై వ్యవసాయం వృత్తిగా పెట్టుకుని ఆ పూళ్ళోనే ఉంటూ, రాజకీయ నాయకులతో వ్యాపారాలు పెట్టుకుంటుంటాడు. అతనికి తల్లి తప్ప ఇంకెవరూ లేరు. జిల్లా పరిషత్ అధ్యక్షుడిని ఆశ్రయించుకుని ఉంటాడు. మనిషి పైకి ఎంత సౌమ్యంగా కనిపిస్తాడో అంత క్రూరుడు. తనకు కిట్టని వారిపై పరోక్షంగా ఎంత హానికైనా పాల్పడతాడు. విశ్వపతి ఇంట్లోనే పక్క భాగంలో హైస్కూలు మాస్టారు రామం కాపురం ఉంటాడు.

ఆ స్కూలుకు నాలుగు రోజు లైంది కొత్త తెలుగు మాస్టారు ఆనందం వచ్చి. ఆనందం ఎం.ఎ. లో క్లాసు రాకపోవడం వల్ల హైస్కూలు మాస్టరుగా వచ్చాడు.

ఆ పూరికీ—తాలూకాకు ఆరు మైళ్ళ దూరం ఉంటుంది. పూళ్ళో ప్రైమరీ హెల్త్ సెంటర్ ఉంది. ఉచితంగా పెద్ద వైద్యం కావాలనుకున్నవారు తాలూకా ఆస్పత్రికే వెళతారు. సినిమాకు వెళ్ళదలిచిన వారుకూడా తాలూకాకే వెడతారు.

అది వెన్నెల రాత్రి. ఆనంద్ తాలూకాలో మొదటాట సినిమా చూసి, ఆ రాత్రికి ఉండి పొమ్మని మిత్రులు బలవంతం చేసినా ఉండకుండా సైకిలు మీద వస్తూంటాడు. ఉషారుగా ఈలపాట పాడుతూ మామిడితోపు దాటాడు. మొగిలితోట దాటబోతుండగా, అప్రయత్నంగా ఎదురు వస్తూన్న తాచుపాము మొగిలి తోటవైపు మళ్ళడం కనిపించింది.

ఆనంద్‌కు ఏదో అనుమానం వేసి దాన్ని వెన్నెల్లో పరకాయించి చూశాడు. సైకిల్‌కు బ్రేకు వేసి దిగుతూ "ఆగు" అని గర్జించాడు. చిత్రం! మొగిలి పొదల్లోకి పోబోతున్న తాచు ఆగిపోయింది. రోషంగా పడగ విప్పబోయింది. ఆనంద్ మనసులో ఏ మంత్రం పఠించుకున్నాడో ఆ తాచును ఉద్దేశించి "నీవు ఎవరిని కాటేసి వచ్చావో అక్కడకు వెళ్ళి విషం వాపసు పీల్చుకురా" అని ఆజ్ఞాపించాడు. ఎత్తబోయిన పడగ వాల్చుకుని, మొగిలి పొదల్లోకి వెళ్ళేదల్లా వెనక్కు తిరిగింది. ఆనంద్ సైకిలును నడిపించుకుంటూ నడుస్తాడు. దృష్టి అంతా ఆ తాచుమీదే ఉంది. కొంత సేపటికి తాచు కనపడ లేదు. ఆనంద్ సైకిలు ఎక్కాడు. మనసులో ఏదో మంత్రం ఉచ్చరిస్తూనే ఉన్నాడు.

ఆనంద్ సైకిలు మీద పూళ్ళోకి వచ్చాడు. రాజశేఖరం మేడ ముందు జనం గుమిగూడారు. ఏడుపులు వినవస్తున్నాయి. ఆ ఇంట్లోనే ఎవరినో పాము కాటేసిందని నిర్ణయించుకుని సైకిలు దిగాడు. సైకిలు ఒక పక్కగా పెట్టి అక్కడి వారిని అడిగి తెలుసుకున్నాడు. లోపలికి నడిచాడు.

రాజశేఖరంగారి అమ్మాయిని కింద పడుకోబెట్టారు తల్లి పక్కన కూర్చుని గోడు గోడున ఏడుస్తున్నది. అక్కడ కూడిన వారి మాటల వల్ల ఏనాది సుబ్బడూ, తంబళ్ళ బుచ్చయ్యా! పూళ్ళో లేరని తెలిసింది. ఆనందు రాజశేఖరంగారి అమ్మాయిని పరిశీలించాడు. దేహం నలుపు ఎక్కుతున్నది. నోట్లోనుంచి నురుగు వస్తున్నది. రాజశేఖరంగారి భార్యకు ధైర్యం చెబుతున్న హెడ్మాస్టరును ఆనంద్ పిలిచాడు.

"మాస్టారూ! ఎవరూ భయ పడ నక్కర లేదు. ఆ అమ్మాయి దక్కుతుందీ. కాని, మీ రంతా నేను చెప్పినట్టు వినాలి" అన్నాడు.

అర్థంకాక అయోమయంగా హెడ్మాస్టరితోపాటు అందరూ ఆనంద్ వైపు చూశారు.

"నా మాటలు నమ్మండి. ఆ అమ్మాయిని ఏ పరిస్థితిలో, ఎక్కడ పాము కాటేసిందో సరిగ్గా అలాగే అక్కడ ఉంచండి. విషం వాపసు తీసుకుంటానికి పాము వచ్చింది" అంటాడు.

అతని మాటలు ఎవరికీ నమ్మకం కలిగించలా. కాటేసిన పాము విషం వాపసు తీసుకోవడం విడ్డూరంగా, అవిశ్వాసనీయంగా తోచింది వాళ్ళకు.

"ఏమిటయ్యా, ఆనంద్, నీ వనేది?" సాలోచనగా అన్నారు హెడ్మాస్టరు.

"నిజం, మాస్టారూ! నేను చెప్పినట్టు చేయండి." స్థిరంగా అన్నాడు ఆనంద్.

"ఎవరిలో ఏ మహిమ ఉందో—అలాగే చేద్దాం. నాకు కావలిసింది నా తల్లి బతకడమే!" ఏడుస్తూనే అంది రాజశేఖరంగారి భార్య.

ఆ అమ్మాయి గదిలో మంచం మీద పడుకుని ఏదో పుస్తకం చదువుకుంటున్నదట. తల్లి పడుకోబోతూ గదిలోకి వచ్చేటప్పటికి చదువుతున్న పుస్తకం గుండెమీద ఉన్నదట. నోట్లోంచి నురగ వస్తున్నదట. అప్పుడే ఆమె పాము కరిచిందని కేకలు పెట్టేటప్పటికి ఇంట్లో నౌకర్లు, ఇరుగు పొరుగు వారు పోగై ఆ అమ్మాయిని బయటకు తెచ్చారుట.

ఆ ప్రకారమే ఆ అమ్మాయిని నలుగురి సహాయంతో ఆమె గదిలోకి తీసుకు వెళ్ళి మంచంమీద అంతకు ముందు ఎలా పడుకుని ఉందో అలాగే వెల్లకిల పడుకో బెట్టారు.

"సరిగ్గా ఇలాగే పడుకుని ఉందా?" రాజశేఖరంగారి భార్యని ఉద్దేశించి అడిగాడు ఆనంద్.

"జడ కిందకు వేలాడుతున్నది" అందామె.

ఆ జడ కూడా కిందకు వేలాడేటట్టు వేశారు.

"మనమంతా బయటకు వెడదాం పదండి.

---

## నాటి కథ

పాము మంత్రాల మీద, చేత బడుల మీద నమ్మకాలు ఎక్కువగా ఉండే రోజుల్లో స్వర్గీయ సింగరాజు లింగమూర్తిగారు రాసిన కథ ఇది. అముద్రితం.

పాము వచ్చి విషం వాసన తీసుకుంటుంది'' అన్నాడు ఆనంద్.

అందరూ అపనమ్మకంగానే బయటకు వచ్చారు. వాళ్ళ వెనకే ఆనందూ బయటకు వచ్చి—

''ఆ. ఇక నీ పని కానిచ్చుకుని పో.'' అన్నాడు గట్టిగా.

కొన్ని క్షణాలు, నిమిషాలు గడిచాయి.

ఆనందు దృష్టి దొడ్డివైపు ఉంది.

''అదుగో అటు చూడండి—పాము విషం తీసుకుని వెడుతున్నది'' అన్నాడు.

అందరి చూపు అటు పడింది. ఒక్కొక్కరు బాణా కర్రలతో అటు ఉరకబోయారు.

''ఆగండి. అది ఇప్పటికే సగం చచ్చింది. దాని దారిని దాన్ని పోనీయండి?'' అని వాళ్ళను ఆపాడు.

మరి కొన్ని క్షణాలు ఆగి—''పదండి. లోపలికి'' అన్నాడు ఆనంద్.

అందరూ లోపలికి వెళ్ళారు. ఆనంద్ మంచం ముందు నిలబడి ఆ అమ్మాయి ముఖంలోకి ప్రసన్నంగా చూస్తూ లోపల ఏవో మంత్రం ఉచ్చరించాడు. ఆ అమ్మాయి నిద్దరలో నవ్వుతోంది.

''ఇక మీ అమ్మాయిని లేపండి'' అన్నాడు.

రాజశేఖరంగారి భార్య కూతురిదగ్గరకు వెళ్ళి, ''అమ్మడూ...అమ్మడూ'' అని పిలిచి భుజం తట్టింది.

ఆ అమ్మాయి కళ్ళు తెరిచింది.. గదిలో ఎదురుగా అందరిని చూసి ఆశ్చర్యపడుతూ లేచి కూర్చుంది. 'ఏమిటమ్మా ఇంతమంది వచ్చారు?'' అని తల్లిని ప్రశ్నించింది.

''నిన్ను పాము కరిచిం దమ్మా.''

''అమ్మ బాబోయ్ పామే'' అంటూ భయంగా మంచం మీదినుంచి కిందికి దూకింది.

ఆనంద్ ఆమె చిన్న పిల్ల చేష్టకు నవ్వుకుని, ''మీరు అమ్మాయిని అదర గొట్టేశారు'' అన్నాడు.

తల్లి జరిగిందంతా చెప్పి, ''దేవుడిలా వచ్చి అమ్మాయిని బతికించావు, నాయనా! సంతోషంగా ఇస్తున్నా... కాదనకు, బాబూ!'' అంటూ మెడలోని హారం తీసి ఆనందుకు ఇవ్వబోతుంది.


క్షమించండి. నా చేతనైన ఉపకారం ఒకరికి చేయడమే కాని, ఇలాంటి బహుమానాలు పుచ్చుకోవడం అలవాటు లేదు. మా గురువాజ్ఞ కూడా ఏ ప్రతిఫలం తీసుకో కూడదనే'' అంటాడు.

అప్పుడూ రాజశేఖరంగారి అమ్మాయి లలిత దృష్టి ఆనంద్ మీద పడింది. ఆ చూపు మరల్చుకో లేకపోయింది.

''నే వెడతానండీ, వస్తారా, మాస్టారూ!'' హెడ్మాస్టారితో అంటాడు ఆనంద్.

''నేను కాసేపు ఆగి వస్తా, నీవు వెళ్ళు'' అంటాడు.

ఆనంద్ వెళ్ళబోతాడు. ''ఆగండి'' అంది లలిత.



అతను ఆగిపోయి ఆమె వంక చూశాడు. ఇద్దరి చూపులు కలుసుకుంటాయి. లలిత అతని దగ్గరకు వచ్చి—"నాకు ప్రాణదానం చేశారు. అమ్మ బహుమానం ఇస్తే వద్దన్నారట. కనీసం మీ పాదాలకైనా నన్ను నమస్కరించనీయండి" అంటూ కిందికి వంగి అతని పాదాలకు నమస్కరిస్తుంటే—"నేను మీరు వూహించినంత గొప్పవాడి నేం కాదండి" అంటాడు. లలిత లేచి అతని ముఖంలోకి చిరునవ్వుతో చూస్తుంటే ఒక్క క్షణం ఆమె కాటుక కళ్ళలోకి చూసి, ఆమె పక్కగా వచ్చిన తల్లితో—"వస్తానండీ. ఎవరి చేతనైనా మినుములు పంపండి. మంత్రించి పంపుతా. అవి దొడ్లో అక్కడక్కడ చల్లండి. ఏ పామూ ఈ వాయలకు రాదు" అంటాడు.

"అలాగే, బాబూ!" అంటుం దామె.

ఆనంద్ వెళ్ళిపోతాడు. అతను వెళ్ళినవైపే లలిత చూస్తూ ఉంటుంది.

"అయ్యో నా తెలివి తెల్లారా! ఇంత ఉపకారం చేశాడు. కనీసం పేరేమిటో, ఎవరి వాడో, మినుములు ఎక్కడకు పంపమంటాడో కూడా అడగ లేకపోయాను" అంటుంది లలిత తల్లి.

ఆనంద్‌ను గురించిన వివరాలు హెడ్మాస్టరు చెబుతూ, "నాలుగు రోజులైంది మా స్కూలుకు తెలుగు మాస్టారుగా వచ్చి ప్రస్తుతం మా ఇంట్లోనే ఉంటున్నాడు" అన్నాడు.

తెల్లారేటప్పటికి వూరంతా పాకిపోయింది. రాజశేఖరంగారి అమ్మాయిని పాము కరిస్తే ఆనంద్ బతికించాడని, కాటేసిన పాము వచ్చి విషం తీసుకోవడం అందరికీ విడ్డూరంగా తోస్తుంది.

ఆ రాత్రే హెడ్మాస్టరు, ఆయన పెద్ద కూతురు మాలతి ఆనంద్‌ను ప్రశ్నిస్తారు. పాము వచ్చి విషం వెనుక తీసుకోవడం ఏమిటని?

"పాము వడకవల్ల ఎవరినో కాటేసి వచ్చిందని తెలుసుకున్నాను. కాటేసి ఎంత సేపైందో, నేను చూసే సమయానికి కాటు తిన్నవారు ఏ పరిస్థితిలో ఉంటారో వూహించుకుని, అక్కడినుంచే మంత్రం వేసుకుంటూ బయలుదేరాను. ఇక పాము విషం వెనుక తీసుకోవడం విషయం. అది విషం వెనుక తీసుకోవడం వల్ల దాని ఆయుర్దాయం క్షీణిస్తుంది. గుడ్డు రంగు మన్నట్టు ఉంటుంది. ఆ పరిస్థితి దానికి దారుణమైందే! అది తప్పించటానికి ఒక ప్రయోగం చేశాను. దానివల్ల అది మళ్ళీ పాటప్లోకి వెడుతూ ఒక చెట్టుకు కాటేసి, ఆ విషం వెళ్ళగక్కుతుంది. ఇక అది మళ్ళీ ఎవరినీ కాటెయ్యలేదు. ఇక ఆ చెట్టంటారా? అది ఆకూ, పూవూ లేక ఎండి పోతుంది. అంతే. అది మళ్ళీ ఎవరినీ కాటేయకుండా ఉండాలనే ఆ విధంగా చేశాను" అంటాడు.

తెల్లారేటప్పటికి ఆ విడ్డూరం చెప్పుకుని కొందరు ఆనందును చూడటానికి హెడ్మాస్టరింటికి వస్తారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు తాలూకా నుంచి జీపులో వచ్చి దిగుతాడు. ఆయన ఒత్తాసులు, వెళ్ళి ఆ రాత్రి జరిగిన విడ్డూరం చెబుతారు.

"చిత్రంగా ఉందే. ఆ కొత్తగా వచ్చిన తెలుగు మాస్టారెవరో నా దర్శనానికి ఇంతవరకు రానేలేదే?" అంటాడు.

"మీరు వూళ్ళో సరిగా ఉండటం లేదు గదండి. వుర్యాన్ని పంపి పిలిపిద్దాం" అంటూ విశ్వపతి ఒక నౌకరును పిలిచి ఆనంద్ కోసం హెడ్మాస్టరింటికి పంపుతాడు.

కొన్ని క్షణాల్లో నౌకరు తిరిగి వచ్చి, "ఆయన్ని చూడటానికి వూళ్ళో వాళ్ళంతా అక్కడ చేరారండి. ఇప్పుడు వీలుగాదు. తరవాత వస్తానని చెప్పమన్నారండి" అంటాడు.

"చూశారా...ఆ మాస్టారికి ఎంత పొగరో?" అని కిర్రెక్కిస్తాడు విశ్వపతి.


అధ్యక్షుడు రామనాథం కాస్త ఆలోచించి, "పోనీ అతనికి వీలు కాకపోతే, జీపులో మనమే వెళ్ళి చూసి వద్దాం" అంటాడు చిరునవ్వుతో.

"మీరు అక్కడకు వెళ్ళడమా? ఇందులో ఏం ఆంతర్యం ఉండాలి" అన్నాడు విశ్వపతి.

"ఏం లేదు. రాజశేఖరం వూళ్ళో లేడుగా. ఆయనగారు రేపో మాపో మంత్రి కాబోతున్నాడయ్యే. మనం వెళ్ళి భార్యను, కూతుర్ని పరామర్శించినట్లు ఉంటుంది. మనూ మనూ హెడ్మాస్టరింటికి వెడదాం. చూడబోతే ఆనందు సామాన్యుడిలా లేడు. రాజశేఖరం వచ్చింతో ఆనంద్ చేరిక వుండే మన వైపున తిప్పుకోవడం మంచిదిగా."

"అబ్బో అబ్బో. ఏ మాలోచన. నేను ఇంత దూరం ఆలోచించలేదు సుమండీ" అంటాడు విశ్వపతి.


# రోజంతా తుమ్ముతూ గడపకండి



జలుబు వల్ల ఒక మంచి రోజును పాడవనివ్వకండి. ముక్కు కారడం, ఛాతీలో కఫం మరియు తలభారం. ఇవన్నీ జలుబు లక్షణాలు. మీరు బాధపడుతారు. ఒక మంచి రోజు పాడవుతుంది. మరి అలాంటప్పుడు తెలివైన పని ఎందుకు చేయకూడదు? కోల్డరిన్ వాడి చూడండి. ఇది ప్రత్యేకంగా తయారు చేయబడిన జలుబు బిళ్ల. ఎంతో అనుకూలమైనది. ఎంతో ఉపశమనం ఇస్తుంది.




జలుబుతో బాధ పడటం ఎందుకూ?
కోల్డరిన్ తీసుకోకూడదూ?

CASBC-111-124 TEL

ఆనంద్ మంత్రశాస్త్రం తెలిసిన వాడు. వాస్తు శాస్త్రం తెలుసు. అతను గాయత్రీ ఉపాసకుడు. హోమియోపతి మందులు వాడుతాడు. సమాజ శ్రేయస్సు కోసం తన మంత్రశాస్త్రాన్ని, విద్వత్తును వినియోగించాలంటాడు. అదే వృత్తిగా పెట్టుకుంటే అనేక స్వార్థాలు, ప్రలోభాలు ఏర్పడుతాయంటాడు.

"ఇరుగు పొరుగు వారికి హోమియోపతి మందులు ఉచితంగా ఇవ్వడం వల్ల వూళ్ళో చాలామంది ఆనంద్ దగ్గిరికే వస్తున్నారు. అందువల్ల డాక్టర్ నాయుడి ప్రాక్టీసు, ధన్వంతరి నిలయం ఆచార్యం గారి' ప్రాక్టీసు చాలామటుకు పడిపోతుంది. కషాయాలు, చేదుమందులు. అయినదానికి, కానిదానికి సూది పోట్లు లేకుండా తియ్యటి మంత్రాలతో ఏ రోగాన్నైనా నయం చేస్తున్న ఆనంద్ దగ్గిరికే జనం పోవడంలో విడ్డూరం లేదు.

వృత్తి రీత్యా డాక్టర్ నాయుడికీ, ఆయుర్వేదం ఆచార్యంకీ మనస్పర్థలున్నా, పడక పోవడం ఉన్నా ఇద్దరికీ ప్రాక్టీసు పడిపోవడంతో ఇద్దరూ ఒక్కటై మూడో వ్యక్తి ఆనంద్ గురించి ఆలోచించడం, అతన్ని ఏ విధంగా పడగొట్టడమా అని దురాలోచనలు చేస్తుంటారు. వీళ్ళకు తోడ్పడి రెచ్చగొడతాడు విశ్వపతి.

విశ్వపతికీ ఆనందంటే పడదు. దానికి కారణం తన పక్క భాగంలో ఉంటున్న రామూకి ఇల్లు మంచిది కాదన్న సాకుతో ఇల్లు ఖాళీ చేయిస్తాడు. విశ్వపతి రామం భార్యమీద కన్నేశాడు. ఆమెతో లేకిగా ప్రవర్తిస్తాడు. ఎలాగైనా తన వశం చేసుకోవాలని ఉవ్విళ్ళూరుతున్న తరుణంలో వాళ్ళు ఇల్లు ఖాళీ చేయడంతో ఆమెమీదా, ఆనంద్‌మీద ద్వేషం ఏర్పరుచుకుంటాడు. ఆమె తనకు లొంగలేదన్న ఈర్ష్యతో, వాళ్ళు కొత్త ఇంట్లో చేరాక ఎవరిచేతో చేతబడిచేయిస్తాడు. దానికి విరుగుడు చేసి, ఆ ఆపద నుంచి ఆమెను కాపాడిన వాడు ఆనందే. అందుకే ఆనందంటే పగ విశ్వపతికి.

ఒక సాయంత్రం ఆనంద్ ఆంజనేయస్వామి గుడికి వెళతాడు. అక్కడ లలిత తమ్ముడితో కనిపించి నమస్కరిస్తుంది.

"మిమ్మల్ని మళ్ళీ చూడలేక పోయాను. రేపు మా ఇంటికి రండి. మా నాన్నగారుకూడా వచ్చారు" అని ఆహ్వానిస్తుంది.

"వస్తాలెండి." మాట వరుసకు అంటాడు.

"రేపు శలవేగా, మధ్యాహ్నం మా తమ్ముడిని పంపిస్తా. తప్పకుండా రావాలి. మీ కోసం ఎదురు చూస్తా" అంది లలిత.

ఆనంద్ నవ్వి, "తప్పకుండా వస్తా. మీ తమ్ముడ్ని పంపనక్కర లేదు" అంటాడు.

ఆ మరునాడు వాళ్ళింటికి పోతాడు ఆనంద్.

క్రమంగా ఆ కుటుంబంతో పరిచయం, స్నేహితం పెరుగుతాయి.

హెడ్మాస్టరు గారి పెద్ద కూతురు మాలతి ఆనంద్‌కు స్నేహితంగానే ఉంటుంది. ఆమె చెల్లెలు హైస్కూలులో చదువుతుంటుంది. అక్క ఆనందును ప్రేమిస్తున్నదేమో ననిపిస్తుంది. ఆనందును ఇంట్లో ఉంచుకోవడం వల్ల విశ్వపతి బృందం పుకార్లు







లేవదీస్తుంది మాలతీ ఆనంద్‌ల మధ్య ఏదో సంబంధం ఉందని. దాంతో ఆనంద్ ఆ ఇంట్లోంచి మారి రామం మాస్టారితో కలిసి వేరే ఇంట్లో చేరుతారు.

రామం భార్య సునంద బి. ఎస్ సి. తప్పింది. చదువుకునే రోజుల్లో వివాహాన్ని గురించి చాలా కలలు కనింది. ఏ ఐ. ఎ. ఎస్. కో భార్యకావాలనుకునేది. ఆమె తండ్రి బీదవాడు కావడం, ఆమె బి. ఎస్సి. తప్పడంతో వెంటనే బి. ఇడి. పాసైన రామంతో వివాహం జరిపించాడు. ఆమె చదువుకునే రోజుల్లో శ్యామ్ అనే కాలేజీ విద్యార్థిని మనసులో నిలుపుకుంది. వివాహం అయ్యాక కలలు కల్లలై రామంతో. జీవితం గడపాల్సి వచ్చేటప్పటికి అసంతృప్తి ఏర్పడింది. ఆ అసంతృప్తినించి తేరుకుని రామంతో సుఖంగా ఉంటున్న రోజుల్లో శ్యాం కనిపిస్తాడు. శ్యాం ఎవరో కాదు. జిల్లా పరిషత్ అధ్యక్షుడి కుమారుడు.

ఒక రోజు రామం దంపతులు, ఆనంద్, లలిత, మాలతి ఆమె చెల్లెలు. శ్యాం అంతా పిక్నిక్‌కు కొండ మీదికి వెడతారు. శ్యాం కెమెరాతో ఫోటోలు తీస్తాడు. శ్యామును చూసిన సునంద పాత జ్ఞాపకాలు తొలుస్తాయి. అందరూ విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఆమె ఒక్కతే ఒక చెట్టు కింద కూర్చుని ఏదో ఆలోచిస్తూంటుంది. శ్యాం అటు వచ్చి కెమెరా క్లిక్ మనిపిస్తాడు. ఆ ఫోటో బయట పెట్టవద్దని ఆమె ప్రాధేయపడుతుంది.

ఒక రోజు వీళ్ళంతా కలిసి తాలూకాపు కార్లల్లో సినిమాకు వెళ్ళి రాత్రి తిరిగి వస్తుంటారు. ముందు వస్తున్న కారు లలిత డ్రైవ్ చేస్తుంటుంది. వూళ్ళోకి రాబోతుంటే కారుకు అడ్డంగా తోకమీద నిలబడితే పామును చూసి భయంతో లలిత కెవ్వున కేక పెట్టి కారు ఆపేస్తుంది.

మెసు కారులోంచి దిగి వచ్చిన ఆనంద్ పామును చూశాడు. లాల్చీ జేబులోంచి చేతిరుమాలు తీసి పల్లకీ బొంగులా మెలి పెట్టుతూ ఏదో మంత్రం వల్లించి దాన్ని ఆ పాము మీద వేస్తాడు. అది వెంటనే పడగ దించి పల్లకి బొంగులా వంగి అవస్థ పడుతూ వెళ్ళిపోతుంది.

విశ్వపతి పన్నాగాలకు పరోక్షంగా ఆనంద్ అడ్డు పడడంతో అతనిలో తీవ్రమైన ద్వేషం ఏర్పడింది. ధన్వంతరి ఆచార్యం గారితో మంతనాలు జరిపి, పై వూరి నుంచి ఒక ప్రసిద్ధ చేతబడిదారుని పిలిపించి, ఆనంద్‌మీద ప్రయోగం చేయిస్తాడు.

ఆనంద్ ఆ సమయంలో తన గదిలో కుర్చీలో కూర్చుని ఏదో పుస్తకం చదువుతుంటాడు. అధాట్టుగా కుర్చీ ఒక్క కోడుమీద గిరగిర తిరుగుతుంటుంది. కళ్ళు తిరిగి కింద పడుతూ కెవ్వున కేక వేస్తాడు. కుర్చీ తిరగడం ఆగిపోయింది. విరామం, పక్క భాగంలోని అతనిభార్య వచ్చి చూస్తారు. ఆనంద్ ఏదో బాధ పడుతున్నాడు. నోట మాట రాదు. వీళ్ళకేమీ పరిస్థితి అర్థం కాక, నలుగురినీ పిలుస్తారు. హెడ్ మాస్టరు, మాలతి, రాజశేఖరం లలిత అందరూ వస్తారు. ఆనంద్ బాధ పడుతూనే ఏదో సైగ చేస్తాడు. అది ఎవరికీ అంతు పట్టదు. చివరకు లలిత అతని దగ్గరగా వెడుతుంది. లతనేదో గొణిగాడు. లలిత ఒంటని మిని అర్థం చేసుకుంటుంది." వారిని బావి దగ్గరకు తీసుకెళ్ళమని అన్నారు" అని చెబుతుంది.

అతన్ని బావి దగ్గరకు లేవ దీసుకు వెళ్ళి బావి పళ్ళెంలో గోడకు ఆనించి కూర్చో పెట్టారు. తలకు స్నానం చేయించమని సంజ్ఞ చేస్తాడు. ఆ విధంగానే చేస్తారు. స్నానం అయ్యాక అలాగే కూర్చుని లలితతో విభూతిపండు తెప్పించమని సంజ్ఞ చేస్తాడు. అది తెచ్చిస్తే చేతుల్లో పట్టుకు ఏదో మంత్రం లోలోపల వల్లిస్తుంటాడు. క్షణాలు నిమిషాలు గడుస్తున్నాయి. ఆనంద్ ముఖంలో ఏదో దివ్య తేజం వెలగడం అందరూ చూశారు. మరి కొన్ని క్షణాల్లో ఒక ఆచార్యులు నోట్లోంచి నెత్తురు కక్కుతూ జనాన్ని నెట్టుకుని వచ్చి ఆనంద్ పాదాల మీద క్షమాపణ కోరి, తనను రక్షించమంటాడు. ఆనంద్ అతని వంక తీక్షణంగా చూసి "వచ్చిన విద్యను సార్థకతకు ఉపయోగించు కోవాలి కాని, జనాన్ని బాధ పెట్టకూడదు. నీ కిదే శాస్తి" అంటూ. చేతిలోని విభూతిపండను బలంగా ఆచార్లు నోటిమీదకు విసిరాడు. లబో దిబో మంటూ ఆచార్యులు వెళ్ళిపోయాడు.

తరవాత ఆనంద్ చెప్పాడు--ఆయన తనకు చేసిన ప్రయోగనం గురించి. "అటువంటి వాడి పళ్ళు పీకించాలి ఇంకెవరికీ ప్రయోగం చేయకుండా" అన్నారు రాజశేఖరంగారు.

"అక్కరలేదు. ఇక అతనేం చేయలేడు. విభూతి దెబ్బకు పళ్ళు కదిలిపోయాయి. ఇక ప్రయోగం చేసినా పటుత్వం ఉండదు" అన్నాడు ఆనంద్.

విశ్వపతి మాలతిని పెళ్ళి చేసుకోవాలని ప్రయత్నిస్తాడు. దానికి జిల్లా పరిషత్ అధ్యక్షుడు హెడ్ మాస్టరుతో సంప్రదిస్తాడు. విధి లేని పరిస్థితిలో హెడ్మాస్టర్ అంగీకరిస్తాడు కాని, మాలతి ఇష్టపడదు. శ్యాము, మాలతుల పరిచయం పెరిగి

ప్రేమగా మారుతుంది. ఒకరి కొకరు మనసు విప్పి మాట్లాడుకుంటారు. శ్యాం మీద విశ్వపతి లేనిపోని ఆరోపణలు చేసి తండ్రికి చెబుతాడు. సరోజినికి శ్యాముకు అక్రమమైన సంబంధ మున్నట్లు చెబుతాడు. శ్యాం లేనప్పుడు అతని గదిలోని సరోజినీ, శ్యాముల ఫోటోలు దొంగిలించి, తాలూకా వెళ్ళి ఫోటోగ్రాఫీ ట్రిక్‌తో ఇద్దరినీ కలిపి ఒకే ఫోటోలో ఉండేట్లు చేసి, ఋజువుగా చూపిస్తాడు. దానితో తండ్రికి కొడుకు మీద అసహ్యం కలిగి శ్యాంను పుంటలిస్తాడు.

శ్యాం విరక్తితో ఉంటే ఆనంద్ అతనికి ధైర్యం చెప్పి, పరిస్థితులు త్వరలో చక్కబడుతా యంటాడు. అస్థిరమైన మనస్సుతో ఉన్న సరోజను ప్రశాంత మనస్కను చేయడానికి ఆనంద్ తీర్మానిస్తాడు.

సగం నిర్మాణంలో ఆగిపోయిన సినిమా హాలును పరిషత్ అధ్యక్షుడు పునర్నిర్మాణం ముగించి. ఆ రోజు కొత్తగా మంత్రి మండలిలో చేరిన రాజశేఖరరావు అధ్యక్షతలో సమావేశం ఏర్పరిచి ఆ రోజే మొదటి ఆటతో ఒక సినిమా ప్రారంభింప జేశాడు.

సినిమా ఒక అర్ధగంట నడిచి ఆగిపోయింది. ఎంత ప్రయత్నం చేసినా మళ్ళీ ప్రారంభించ లేదు. జనం హాలునుంచి బయటకు వచ్చారు. అందరితో పాటు బయటకు వచ్చిన ఆనంద్, పక్కనున్న వారితో మాట్లాడుతూ యాధాలాపంగా తలెత్తి హాలు ముఖ ద్వారం వైపు చూస్తాడు. ఏదో అనుమానం తోస్తుంది. కొన్ని నిమిషాలు అలాగే చూసి ఏదో నిర్ధారణ చేసుకుని, హాలు ముఖ ద్వారం ముందు కూర్చుండి, యజమానిని పిలిపించి, ''ఒక్క అరగంటలో మళ్ళీ సినిమా నడుస్తుంది. నేను చెప్పినట్లు చేయండి'' అన్నాడు. తొమ్మిది కొబ్బరికాయలు, తొమ్మిది నిమ్మకాయలు, తొమ్మిది నూతన వస్త్రాలు, తొమ్మిది తమలపాకులు, తొమ్మిది వక్కలు తెప్పించి నిష్టలో కూర్చుంటాడు. ఇరవై నిమిషాలు గడిచాక, అతను కళ్ళు తెరిచి, నూతన వస్త్రాలతో అవి కట్టి, హాల్లో స్క్రీన్ చుట్టూ పెట్టించాడు. సినిమా పూర్తి అయ్యాక అవి పైకి వేలాడ కట్టించి ఉంచా లన్నాడు. స్క్రీన్ దగ్గర అవి పెట్టించి, అక్కడ మళ్ళీ ఏవో మంత్రోచ్చారణ చేసి కిందికి దిగి వచ్చాడు. ఇక ప్రొజెక్టర్ ఆన్ చేయమన్నాడు. చిత్రం! అంతకు ముందు ఎంత ప్రయత్నించినా కానిది మళ్ళీ తెరపై సినిమా ప్రారంభమైంది.

సినిమా ఇంకా కొన్ని నిమిషాల్లో ముగుస్తుందనగా ఏవో కేకలు అరుపులు వినవచ్చాయి హాల్లోని వారికి. అందరూ బయటకు వచ్చారు. ఆనందూ వచ్చాడు. వూళ్లో ఇళ్ళు తగల బడటం కనిపించింది. అందరితో ఆనందూ వూళ్లోకి నడిచాడు.

హెడ్మాస్టరిల్లు తగలబడుతున్నది: ఆ మంటలు చూసేటప్పటికి ఆనందులో ఏదో అనుమానం వేసింది. వెంటనే ఒక బావి దగ్గర స్నానం చేసి, రెండు చేతులతో రెండు కడవలు పట్టుకుని మంటల్లోకి చొచ్చుకు పోయాడు. చిత్రం. మంటలు ఆగిపోయాయి. ఇక్కడ మంటలు ఆగిపోగానే రాజశేఖరంగారి మేడనుండి అగ్నిజ్వాలలు లేచాయి. అక్కడా ఆ విధంగానే చేశాడు ఆనంద్. ఆ తరవాత ఆనంద్ ఉంటున్న ఇల్లు, తరవాత జిల్లా పరిషత్ అధ్యక్షుడి ఇల్లు మంటల్లో ఉండటం—అవి ఆనంద్ ఆర్పడం జరిగింది.

వూళ్ళో జనం అందరూ పోగయ్యారు.


''శ్మశానంలోకి వెళ్ళి చూడండి—అక్కడ ఇద్దరు వ్యక్తులు చేస్తున్న పని'' అని చెప్పాడు ఆనంద్. కొందరు అటు పరుగెత్తారు. మరి కొన్ని నిమిషాల్లో విశ్వపతిని, జడదారిని పట్టుకు వచ్చారు.

''ఇన్నాళ్ళూ వూళ్ళో ఇటువంటి విచిత్రాలు జరగడానికి కారకుడు విశ్వపతి అని నాకు తెలుసు. ఇన్నాళ్ళూ నా గురువు పుత్రుడని క్షమించి వూరు కున్నాను. ఈ నాటితో ఇతని పాపం పండింది'' అని చెప్పాడు ఆనంద్.

విశ్వపతి అందరికీ క్షమాపణ కోరి ఏ విషం మింగాడో అక్కడి కక్కడే కుప్పకూలాడు. ఆ గురు మెవరో మాత్రం బయట పెట్టలేదు ఆనంద్.

ఆనందూ—లలితకు, శ్యాం—మాలతికి వివాహం ప్రతిపాదిస్తారు రాజశేఖరంగారు. హెడ్మాస్టరు, రామం, సరోజలు 'శుభం' పలుకుతారు. ★


# తెలుగులో భారతీయ శిక్షా చట్టము




శిక్షకు గురి అయ్యే నేరములు ఏవి? 511 నేరములను, వాటికి విధించబడు శిక్షలను చట్ట వివరణములతో తేటతెనుగునందు విపులముగా వివరించబడిన పుస్తకము ఇది సామాన్యులకు, రక్షణాధికారులకు, న్యాయ శాస్త్రమును అభ్యసించు విద్యార్థులకు న్యాయవాదులకు, మిక్కిలి ఉపయోగపడు పుస్తకము ఇది.

భారతీయ శిక్షా స్మృతిని కూలంకషంగా తెలుసుకో గోరువారికి ఇదొక గొప్ప సదవకాశము.

వెల రూ.15-75
పోస్టేజి రూ.3-25 అదనం

DEVI PRASAD

BALAJI PUBLICATIONS
103, PYCROFTS ROAD MADRAS-600 014